తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
01, జూన్, 2026

## మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే31 (జనంసాక్షి):** ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలాలు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బు లు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకట నలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసే జ్‌లను నమ్మి ఎవరూ మోస పోవద్దని హెచ్చరించారు. ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నా రని తెలిపారు. ఆస్తుల కొను గోలు సమయంలో సంబం ధిత పత్రాలను పూర్తిగా పరి శీలించి, అధికారిక ధృవీకర ణ తీసుకున్న తర్వాతే లావా దేవీలు చేయాలని సూచించా రు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచు కుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయ డం, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘట నలు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావా దేవీలు చేయవద్దని సూచిం చారు. విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నిం చే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్ ఫండ్స్, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహ రించాలని సూచించారు.

ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేష న్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు. ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయ గలదు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్ర దించాలి అని సూచించారు.

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్ పాలనే

- మహిళలు మహారాణులు..
- ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి
- స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి



**పెబ్బేరు, మే31 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల తో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలో పట్టణ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మహిళలను విస్మరించిందని, నేడు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అనంతరం స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చీరల పంపిణీ చేసినప్పటికీ అవి ఏ ఒక్కరు తట్టుకోలేదని, కేవలం పంట పొలాల వద్ద కనిపించాయని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుందని ప్రస్తుతం పంపిణీ చేస్తున్న చీరలు నాణ్యతతో కూడి విలువలతో ఉన్నాయని గుర్తు చేశారు.

**ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ...** గత ప్రభుత్వాలు ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని మర్చించారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు, డీజిల్ బంకులు, మహిళా క్యాంటీన్లు, సూపర్ బజార్లు ఏర్పాటు చేయడం జరిగిందని, గుర్తు చేశారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పెబ్బేర్ పట్టణంలోనే 64 లక్షలు మహిళా సంఘాలకు వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు. కొద్దిరోజుల్లో పెబ్బేరు పట్టణానికి డిజిల్ బంక్, సూపర్ మార్కెట్, రైస్ మిల్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, జమ్ములమ్మ, శివ సాయి, తాటికొండ కృష్ణ, ఫరీదా, సౌజన్య రెడ్డి, మన్యం, హరి శంకర్ నాయుడు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రామిరెడ్డి, మున్సిపల్ అధికారులు గణేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణ




**కేటీదొడ్డి, మే 31(జనంసాక్షి):** కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా నుంచి గద్వాల జిల్లా ధరూర్, కేటిదొడ్డి మండలాలోని పలు గ్రామాలకు అక్రమ ఇసుక రవాణ యథేచ్ఛగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా రాయచూర్ జిల్లా కృష్ణా నది నుంచి ఆయా మండలాలోని పలు గ్రామాలకు నిత్యం పగలు, రాత్రివేళలో అక్రమ ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్‌ల ద్వారా అక్రమ ఇసుక రవాణ జరుగుతున్న రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు మాకేం పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ఇసుకమాఫీయా రెచ్చిపోతుంది. అక్రమ ఇసుక వ్యాపారులు అధికారులకు నెలమామూళ్లు ఇస్తున్నామని బహిరంగానే చెప్పుకుంటున్నారు. పోలీస్ సిబ్బంది ఎదుటనే కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. అక్రమ ఇసుక రవాణ అడ్డుకట్ట వేయాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయచూర్ జిల్లా కృష్ణానది నుంచి గద్వాల జిల్లా ధరూర్, కేటిదొడ్డి మండలాలకు నిత్యం పగలు, రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా అడ్డ అదుపు లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ ల ద్వారా అక్రమ ఇసుక రవాణ జరుగుతున్న రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు మాకేం పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ఇసుక మాఫీయా రెచ్చిపోతుందని అక్రమ ఇసుక రవాణ అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నారాయణపేటలో లవ్ జిహాద్ కలకలం

- జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత
- మైనర్ బాలిక ఆత్మహత్య నేడు పేట బంద్‌కు వీహెచ్‌పి పిలుపు



**నారాయణపేట, మే31 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం మైనర్ బాలిక ఆత్మహత్య కలకలం రేపింది. బాలిక ఆత్మహత్యకు లవ్ జిహాద్ కారణమని వివిహెచ్‌పి భజరంగ్ దల్ మండిపడ్డాయి. లవ్ జిహాదీ బారిన పడి నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన15 ఏళ్ల మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటనను నిరసిస్తూ జూన్ 1న నారాయణపేట పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు మురళి భట్టడ్, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు వడ్ల శ్రావణ్ కుమార్, కదుదాస్ ప్రవీణ్‌లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వెంటనే చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితుడికి కఠినమైన శిక్ష విధించాలన్నారు. నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి నిందితుడిని అరెస్టు చేయాలని అలాగే బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉధృతమైన నిరస నలు కొనసాగిస్తా మన్నారు. బందుకు జిల్లా కేంద్రంలోని వ్యాపార యజమానులు, ప్రైవేటు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అందరూ సహకరించాలని కోరారు.

# జీతాలనుంచి 1.5 శాతం కట్ చేయడం దారుణం

- రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలు సరికాదు
- పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి

**నారాయణపేట, మే31 (జనంసాక్షి):** రాష్ట్రంలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకునికి తెలియకుండా ఈ నెల జీతం నుండి హెల్త్ కార్డులకు అప్లోడ్ చేసిన వారికి, చెయ్యని వారికి, భార్యభర్తలు ఇద్దరికీ ఒక్క మాటలో చెప్పాలి అంటే ఉద్యోగం ఉన్న ప్రతి వ్యక్తి నుండి బేసిక్ నుండి 1.5శాతం కట్ చేయడం అత్యంత దారుణమని నారాయణపేట జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇది ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తు న్న నిరంకుశత్వ నిర్ణయం అని బావిస్తున్నన్నారు. ఇక ఎంత మాత్రం ఊపేక్షించేది లేదు అని అన్నారు. ఎలాంటి విదివిధానాలు లేకుండా, ఎవరికీ చెప్పా పెట్టకుండా మా అమౌంట్ ను మా జీతం నుండి కట్ చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎట్లా ఉంటాదో ఊహించు కుంటేనే భయం వేస్తుందన్నారు. అందుకే అన్నీ పూర్వపరాలు పరిశీలిం చి ఎమ్మెల్సీ,రాష్ట్ర శాఖ తో సంప్రదించి జే ఏ సి కట్టుబాట్ల నుండి, అవసరం ఐతే ఈ ఎచ్ ఎస్ నుండి కూడా బయటకు రావడానికి వెనుకాడ బోమని తెలిపారు. ఆర్థిక శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ఒంటెద్దు పోకడ లతో నిర్ణయాలు తీసుకో వడం సరికాదు అని అన్నారు. రేపటి సాయంత్రం వరకు రాష్ట్ర శాఖ ఆదేశాల కొరకు వేచి చూద్దాం లేనిపక్షంలో ఉద్యమం నారాయణపేట జిల్లా నుండి ప్రారంభిస్తాం అని వారు అన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**
**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



**పెబ్బేరు, మే31 (జనంసాక్షి):** పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో భుజాల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ నిర్వాహకులు భువనేశ్వర్ రెడ్డి, శంకర్ నేత్రాలయం చెన్నై వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పది రోజుల పాటు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గహ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి చూపు మన జీవితంలో అత్యంత విలువైన వరం, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకొని అవసరమైన వైద్యం చేయించుకోవాలి అని అన్నారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు, తదుపరి చికిత్సకు సహాయాన్ని అందిస్తున్న భువనేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వృద్ధులు, విద్యార్థులు, ప్రతి వయస్సు వారూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సమయానికి కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు అని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమమే మా లక్ష్యం అని అందులో భాగంగానే ఇటువంటి సేవా కార్యక్రమాలను చేయబడుతున్న భువనేశ్వర్ రెడ్డి గారిని చిన్నా రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ ప్రజలు,వైద్య బృందం, నిర్వాహకులుఈ కంటి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ రెడ్డి, కాగేందర్ రెడ్డి, మిథున్ రెడ్డి, గోవింద్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, హరిబాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, బాపు రెడ్డి, కృష్ణయ్య, రాజు నాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, దశరథ్, అయ్యవారిపల్లె సర్పంచ్ కురుమన్న, ఆనంద్ సాగర్, నందిమల్ల రాము, నాయకులు వెంకటేష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటి... బాసరకు ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ కావడం పట్ల హర్షం


K.Divya


Raviteja

**మెదక్ మే31 (జనంసాక్షి):** మెదక్ జిల్లా హవేలీ ఘనపురం మండల పరిధిలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు రవితేజ మరియు దివ్య ట్రిబుల్ ఐటీ బాసరలో ఎంపిక కావడం పట్ల హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ హర్షం వ్యక్తం చేశారు. 2026 విద్యా సంవత్సరం నిన్న రాత్రి ప్రకటించిన సెలెక్టెడ్‌లిస్ట్‌లో పిఎంశ్రీ ఉన్నత పాఠశాల కూచన్‌పల్లి విద్యార్థులు రవితేజ, దివ్య సీటు సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులు పట్టుదల సమయపాలన క్రమశిక్షణతో ప్రతి రోజు కష్టపడి బాసర ట్రిబుల్ ఐటీలో సీట్ పొందారని వాళ్ళ విద్యాభ్యాసం ఉన్నత స్థాయిలో కూడా మంచి స్థానంలో ఉండాలనీ వారి భవిష్యత్తు టెక్నికల్ రంగంలో మంచిగా రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఉపాధ్యాయ బృందం సందీప్ కృష్ణ, మల్లారెడ్డి, పంతంగి శ్రీనివాస్, కొండల్ రెడ్డి మిగతా ఉపాధ్యాయ బృందం పోషకుల తల్లిదండ్రులు అప్ కమిటీ, గ్రామస్తులు బాసర ఐటీలో సీట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై కోహెడ పోలీస్ దాడి

**- బోలెరో వాహనం సీజ్**



**కోహెడ, మే31 (జనంసాక్షి):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు, కోహెడ పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధిలోని వరికోల్ గ్రామ శివారులోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై మెరుపు దాడులు నిర్వహించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజు వరికోల్ గ్రామ శివారులోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో కోహెడ పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూడగానే 1 బొలెరో ఇసుకతో లోడ్ చేయబడి వాగులో ఉండగా సదరు వాహనమును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన ఎటువంటి ప్రభుత్వ అధికారిక అనుమతులు అతని వద్ద లేవని పోలీసులు గుర్తించారు.స్వాధీనం చేసుకున్నవాహనం అలాగే వ్యక్తి వివరాలు బొలెరో వాహనం B No. TG-36-T-2431, యజమాని – మాంకాల బక్క స్వామి తండ్రి యెల్లయ్య, గ్రామం కల్లేపల్లి గ్రామం బెజ్జంకి మండలం బొలెరో వాహనం డ్రైవర్ దాన్ల అఖిల్ తండ్రి లక్ష్మణ్ చిలాపూర్ గ్రామం బెజ్జంకి మండలముకు చెందిన వారు పట్టుబడిన ఇసుక బోలెరో వాహనం కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితునిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జైలుశిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ఐ పి.అభిలాష్ అన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారైన శిక్ష తప్పదని అన్నారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురుపై కేసు నమోదు



**టేక్మాల్, మే31 (జనంసాక్షి):** పేకాట స్థావరాలపై టేక్మాల్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరవింద్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి తమ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని సర్పన్ కుంట తండా శివారులో ఉన్న కోళ్లఫారం వద్ద పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.22 వేల నగదు, సెల్ఫోన్లు, మూడు బైకులు, ఒక ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మల్కాపూర్ లో 403 స్వచ్ఛభారత్



**తూప్రాన్, మే31 (జనంసాక్షి):** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 403వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం గ్రామంలోని పెద్దమ్మ గుడి నుండి గ్రామ పంచాయతీ వరకు చేపట్టారు. ప్లాస్టిక్ ను, చెత్తాచెదారాన్ని తొలగించారు. సిసిరోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరచారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం, మెకిన్ యువత పనిచేస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు, కృష్ణ, వేణు,తిరుపతి, కృష్ణ ముదిరాజు, సరితా పరమేష్, రేఖ నాగరాజు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇకనైనా మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించాలి

**- ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి**
**- ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయంకు వస్తున్న భక్తులకు**
**- నిలవడానికి నీడ లేదు**



**కొల్చారం,మే31,(జనంసాక్షి):** ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకోవడానికి విచ్చేస్తున్న భక్తులు తిరిగి ప్రయాణం చేయుటకు ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సు కోసం నిలువడానికి బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు చెట్ల దగ్గర, షాపుల దగ్గర వేచి ఉండవలసి వస్తుంది. బస్సు వచ్చినప్పుడు షాప్‌ల వద్ద కూర్చున్న ప్రయాణికులు బస్సు ఎక్కడానికి వస్తున్నప్పుడు రోడ్డు దాటుచుండగా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. టీ జంక్షన్ వద్ద బస్సు సెంటర్ ఏర్పాటు చేసినట్లయితే ఏడుపాయల దుర్గభవాని మాతను దర్శించుకొనుటకు వస్తున్న ప్రయాణికులకు నిలువడానికి నీడ ఉంటుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇకనైనా మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సుషెల్టర్ ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుచున్నారు.

# ఆర్మీలో ఉద్యోగం సాధించిన తరుణ్‌కు సన్మానం



**కుకునూరుపల్లి, మే31 (జనంసాక్షి):** లకడారం గ్రామానికి చెందిన మేరుగోజు రమేష్ లావణ్య దంపతుల కుమారుడు మేరు గోజు తరుణ్ భారత రక్షకునిగా ఆర్మీకి సెలెక్ట్ ఆయన సందర్భంగా ఈరోజు తరుణ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసే వైస్ ఎంపీపీ ఎంపీటీసీలకు ఫోరం రాష్ట్ర కార్య నిర్వాహన అధ్యక్షులు దేవి రవీందర్ సర్పంచ్ శిల్ప నరసింహులు ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు లావణ్య భిక్షపతి దేవి నర్సింలు గట్టు చంద్రం శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్ తినిపించారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నిజాంపేట, మే31 (జనంసాక్షి):** నిజాంపేట జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 1996– 97 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. అలాగే గురువులను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పుడు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, జనార్దన్ రెడ్డి ,బాలయ్య, విద్యార్థులు మహేందర్, నసీరుద్దీన్, ఎల్లం, శివప్రసాద్, నారా గౌడ్, యాదగిరి, రాములు పాల్గొన్నారు.

# తెలంగాణా జేఏసీ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**కోహెడ, మే31 (జనంసాక్షి):** జూన్ 2 తెలంగాణా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్‌లో అంబేద్కర్ కూడలిలో జరగనున్న సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోహెడ మండల జేఏసీ చైర్మన్ డాక్టర్ తూమోజు జగదీశ్వరా చారి, విద్యావంతుల వేదిక అధ్యక్షులు దండబోయిన కొంరెల్లి అన్నారు. ఆదివారం కోహెడ మండల కేంద్రంలో ఉద్యమకారులతో కలిసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రప్రభుత్వం నియమించిన తెలంగాణా ఉద్యమకారుల గుర్తింపు కమిటీ రాబోయే రోజుల్లో నిజమైన ఉద్యమకారు లను గుర్తించి గౌరవించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యమించిన ఉద్యమకారులనందరికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ఇప్పటికే నియమించిన కమిటీని అప్పటి జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులతో విస్తరింపజేస్తే బాగుంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేసారు. అప్పటి జేఏసీతో కలిసి పనిచేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ, వ్యాపార, జర్నలిస్టు సంఘాలకు కూడా న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

అప్పటి విద్యార్థి నాయకులుగా తమ జీవితాలను ఫణంగా పెట్టి కేసులు ఎదుర్కొని, ఇప్పటికి వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించాలని అప్పటి విద్యార్థి సంఘాల నాయకులు గోవింద వెంకటేశం, మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాటేటి వేణు, గుజ్జ ఉదయకిరణ్, దొంగల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలి



**తూప్రాన్, మే31 (జనంసాక్షి):**
అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్కు వచ్చిన యువ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్న ట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మహిపాల్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా ఆయనను తన సగృహంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కేంద్రంలోని జొన్నలు విక్రయించండి

- జొన్నల మద్దతు ధర 3699
- పిఎసిఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య, సర్పంచ్ సౌందర్య



**మునిపల్లి, మే31 (జనంసాక్షి):**
రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలోని జొన్నలు విక్రయించాలని పిఎసిఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య, మునిపల్లి సర్పంచ్ రాజగోని సౌందర్య రైతులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన మునిపల్లి లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు జొన్నల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా, దళారుల బారినపడి మోసపోకుండా జొన్నల కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. జొన్నల మద్దతు ధర 36 99 ప్రకటించడం జరిగిందని రైతులు జొన్నల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మంతూరి సరోజిని దేవి, మునిపల్లి గ్రామ సర్పంచ్ రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్ ఇందూరి పాండు పాల్గొన్నారు.

## దేవాలయాలలో చోరీకి పాల్పడిన ఇద్దరు అరెస్టు



**తూప్రాన్, మే31 (జనంసాక్షి):** తూప్రాన్ పట్టణంలోని పెద్దమ్మ ఆలయం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసు విషయం ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తూప్రాన్ ఎస్సై గంగరాజు తెలిపారు తూప్రాన్‌కు చెందిన కాలకంటి వెంకటేష్(35) మొహమ్మద్ షెరీఫ్ (42)లు విచారణలో నిందితులు దేవాలయాలలో చోరీకి పాల్పడినట్లు అంగీకరించారని తెలిపారు. వారి వద్ద నుండి చోరీ చేసిన విగ్రహాలు, పూజా సామాగ్రి ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు పట్టణ ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## బాసర ట్రిపుల్‌ఐటీకి 13 మంది విద్యార్థుల ఎంపిక

**నంగునూరు, మే31 (జనంసాక్షి):**
బాసర ట్రిపుల్‌ఐటీకి శనివారం సాయంత్రం విడుదల చేసిన జాబితాలో నంగునూరు మండలం నుండి 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల ఇంచార్జ్ ఎంఈఓ పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఏడుగురు, నంగునూరు ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు, మగ్దూంపూర్ ఉన్నత పాఠశాల నుండి ఇద్దరూ, గట్ల మల్యాల ఉన్నత పాఠశాల నుండి ఒక్క విద్యార్థిని ఎంపికైనట్లు ఆయన తెలిపారు, ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు, ఈ ఎంపిక పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రూ.15 లక్షల ఎండు గంజాయి పట్టివేత..

- ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీస్..



**నారాయణఖేడ్, మే31 (జనంసాక్షి):**
సంగారెడ్డి డిపిఈఓ కే.శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు 31 అర్ధరాత్రి ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సంగారెడ్డి టీమ్ నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ వెళ్లే దారిలో, నారాయణఖేడ్‌లో వాహనాలు తనిఖీలు చేయగా సేరి తండాకు చెందిన చౌహాన్ ప్రభు, మున్న నాయక్ తండాకు చెందిన రాథోడ్ పర్లాల అనే ఇద్దరి వ్యక్తుల అక్రమంగా ఎండు గంజాయిని బీదర్ నుంచి నారాయణఖేడ్ తరలిస్తుండగా పట్టుబడ్డారు. వారి ఇరువురి వద్ద నుంచి 30 కిలోల ఎండు గంజాయిని ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నమని ఇద్దరు నిందితులను నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్‌కి తరలించారు. గంజాయి విలువ రూ.15 లక్షలు ఉంటుందన్నారు. ఇట్టి దాడులలో సీఐ శంకర్, ఎస్సైలు అనుదీప్, హన్మంతు, కానిస్టేబుల్స్ రాజేష్, సాయి శివ కాంత్, శివకృష్ణ, పద్మ, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ





**మునిపల్లి, మే31 (జనంసాక్షి):**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేరా మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో సిఎస్ఆర్ నిధులతో ఎంఆర్ఎఫ్ సమస్త సహకారంతో నిర్మిస్తున్న నూతన మహిళా కళాశాల భవనం నిర్మాణ పనులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణపనులపై ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బుదేరాలోని డిగ్రీ మహిళా కళాశాల నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాల్ కుంద మల్లేశం, ఈఈ, కళాశాల ప్రిన్సిపాల్ పుణ్య శైలజ,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మార్గదర్శకాలు విడుదల చేయకుండా తగ్గింపు తగదు

- సమాచారం లేకుండా వేతనంలో ఎలా తగ్గిస్తారు
- ఆరోగ్య కార్డుల మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలి
- ఆరోగ్య కార్డులపై ప్రభుత్వ వైఖరి సరైంది కాదు
- మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర శర్మ, పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సిద్దిపేట



నంగునూరు, మే 31(జనంసాక్షి): ఉద్యోగ,ఉపాధ్యాయుల చిరకాల వాంఛ ఆరోగ్య కార్డుల విషయంలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ ఏర్పాటు చేయక ముందే మూల వేతనం 1.5 శాతం తగ్గించడం సరైన చర్య కాదని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర శర్మ పేర్కొన్నారు. ఆదివారం నంగునూరులో వారు మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్య పథకం ప్రారంభం కాకముందే ప్రభుత్వం వేతనం తగ్గింపు చేయడం ఏకపక్ష నిర్ణయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వేతన చెల్లింపు అధికారు(డీడీవో)లకు కూడా తెలియకుండా తగ్గించడం దుర్మార్గమైన చేయగా పేర్కొన్నారు.ఈ చర్య ఉద్యోగ ఉపాధ్యాయులను వంచించడమేనన్నారు. ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా, అసలు ఆరోగ్య పథకం ప్రారంభం కాకముందే వేతనాలలో కోత విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ ట్రస్టులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సాధారణ ఉద్యోగులను సభ్యులుగా చేర్చుతామని చెప్పారని తెలిపారు. ఆ తర్వాత విధి విధానాలు ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత మాత్రమే ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం మినహాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ప్రక్రియ జరగకుండానే,ఉద్యోగ ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా, కనీసం హఠాత్తుగా ఉద్యోగుల మే నెల వేతనాల మూల వేతనంలో 1.5శాతం మినహాయించుకోవడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. కనీసం డీడీవోలకు కూడా సమాచారం లేకుండా వేతనాల్లో కట్ చేయడం ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులను హరించడమేనని విమర్శించారు. ఏయే ఆసుపత్రులలో, ఏయే వ్యాధులకు ఈ పథకం వర్తిస్తుంది? ఆరోగ్య కార్డుకు అర్హులయ్యే కుటుంబ సభ్యులు ఎవరెవరు అర్హులు? ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి? వంటి వివరాలు రాత పూర్వకంగా ఇచ్చిన తరువాతే ఉద్యోగుల మూల వేతనం నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లుల మాట పక్కన పెట్టి, ఎలాంటి విధి విధానాలు లేకుండా ఉద్యోగుల మూల వేతనం 1.5 శాతం ఆరోగ్య కార్డుల పేరిట తగ్గించడం అసమంజసమని పేర్కొన్నారు.

## ట్రిబుల్‌ఐటీ బాసరలో సీటు సాధించిన నౌషిన్ బేగం

- అభినందించిన ఎంఈఓ అబ్దుల్ రహీం, సర్పంచ్ రషీద్



**ఉర్కొండ, మే31 (జనంసాక్షి);** మండలంలోని ఉరుకొండ పేట జడ్పీ పి హెచ్ ఎస్ స్కూల్లో పదవ తరగతి చదివి ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన నౌషిన్ బేగం ట్రిబుల్ ఐటీ బాసర సీటు సాధించడం పట్ల మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, సర్పంచ్ రషీద్ గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సంపాదించడంపై వర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఎంఈఓ అబ్దుల్ రహీం మాట్లాడుతూ పట్టుదల, కృషి, ఏకాగ్రతతో ఉంటే మరిన్ని విజయాలు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

**మండలానికి రెండు ఫ్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు : మండల విద్యాధికారి అబ్దుల్ రహీం**

మండలంలో ఉరుకొండ పేట ,రాచలపల్లిలో రెండు ప్రీ ప్రైమరి పాఠశాలలు మంజూరయ్యాయని ఇట్టి అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ పెద్దలు, యువకులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

## కృష్ణ మండలంలో మూడు ప్రీ ప్రైమరీ స్కూళ్లకు అనుమతి

**- మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్**




కృష్ణ, మే 31(జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ పాఠశాలలను కృష్ణ మండలంలో మూడు పాఠశాలలను మంజూరు చేసిందని మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు. మండలంలోని ముడుమాల, హిందూపూర్, కున్సీ గ్రామాలకు మంజూరైనట్లు పేర్కొన్నారు. జూన్ 12 నుండి 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అడ్మిషన్లు కల్పించి ఆట, పాటలతో ఆహ్లాదకరమైన వాతావర ణంలో విద్యాబోధన చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశానుసారం తగుఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ తరగతులను సద్వి నియోగం చేసుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## తెగిపడ్డ విద్యుత్ తీగలతో ప్రాణాలకు ముప్పు



**కేటీదొడ్డి, మే31 (జనంసాక్షి):** మండల పరిధిలోని గువ్వలదిన్నె శివారు పొలంలో నందిన్నె విద్యుత్ ఉపకేంద్రం నుంచి వచ్చే విద్యుత్ తీగలు తెగి నేలపై పడి రెండు రోజులు గడుస్తున్నా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ తీగలు తెగిపోవడంతో వ్యవసాయ బోర్లు నిలిచిపోయాయి.దీంతో పశువులకు తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకడం లేదు. కోతలు ముగిసిన పొలాల్లో మేస్తున్న పశువులు దాహంతో అల్లాడుతున్నాయి. నేలపై పడి ఉన్న కరెంట్ తీగల కారణంగా పశువులతో పాటు ఆ దారిన వెళ్లే ప్రజల ప్రాణాలకు సైతం ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెగిపడ్డ తీగలకు తక్షణమే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జరిగే ప్రమాదాలకు పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని హెచ్చరించారు. ఈ విషయమై విద్యుత్ అధికారులను వివరణ కోరగా, "అవి ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్లు. చెట్ల కొమ్మలను రైతులే తొలగించాలి. తొలగించనందున భద్రత దృష్ట్యా జంపర్లు తొలగించాం" అని సమాధానం ఇచ్చి దాటవేస్తున్నారని స్థానికులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయం



**రేవల్లి, మే31 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన గాలిగాళ్ళ కురుమయ్య తండ్రి బాలయ్య (55), శనివారం మధ్యాహ్నం తన వ్యవసాయ పొలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు మృతుని భార్య లక్ష్మి కి 5000/– ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి. కురుమయ్య, కే. రాజు, కే. కిరణ్, జి. ఎల్ల స్వామి, కే. ఎల్ల స్వామి, టి. బాల పీరు, వి. భాస్కర్, కే. మధు, గ్రామ పెద్దలు జి. నరసింహ, వి. బాలకృష్ణయ్య, పి. రామచంద్రయ్య, మహిళలు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డుల పేరుతో జీతాల్లో కోతలు

**- ప్రభుత్వ తీరును ఖండిస్తున్నాము**
**- సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**
**- ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ప్రీమియం వసూలు చేయడం దారుణం**



**వనపర్తి బ్యూరో, మే31 (జనంసాక్షి):** అధికారికంగా కార్డులు జారీ చేయకుండా, పథకంపై పూర్తి సమాచారం ఇవ్వకుండానే జీతాల్లో కోత విధించడం ఉపాధ్యాయులను మోసగించడమేనని సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఇపట్టివరకు వరకు వసూలు చేసిన ప్రీమియం మొత్తాన్ని తిరిగి చెల్లించి, కార్డులు జారీ చేసి, విధివిధానాలు స్పష్టం ఉపాధ్యాయుల సంఘాల సమావేశం ఇరపట్టు చేసి నిర్ణయం తీసుకోవాలి. అని శంకర్ గౌడ్ డిమాండ్ చేసారు. హెల్త్ కార్డులు పెరుతో ఒక్క టీచర్‌తో రెండు లేదా మూడు వేల రూపాయలు అనుమతి లెకుండా ప్రీమియం సాకుతో జీతాలలో కొత విధిని చద్దం అనాయం అన్నారు. ఈ హెల్త్ కార్డు పథకం ఇష్టం లేని వారికి దాని నుండి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమ్మతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా మే నెల వేతనాల నుండి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఈ హెచ్ ఎస్ పేరుతో కోతలు విధించడం సరైన విధానం కాదని, ఖండిన్ చారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఆ పథకం అధికారికంగా ప్రారంభం కాకముందే మే నెల వేతనాల నుండి కోతలు విధించడం అనేక సందేహాలకు తావి స్తోందని వారు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ కార్డులు జారీ చేయకపోవడం, రాష్ట్రంలో ఏయే ఆసుపత్రులు ఈ పథకంలో భాగస్వాములయ్యాయో స్పష్టత లేకపోవడం, కార్పొరేట్ ఆసుపత్రుల బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం అధికారిక సమాచారం ఇవ్వకపోవడం, అలాగే పథకానికి సంబంధించిన పూర్తి విధివిధానాలను వెల్లడించకుండానే వేతనాల్లో కోతలు విధించడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు.ఉద్యోగుల పెండింగ్ డి.ఏ.లు, పి.ఆర్.సి. అమలు, ఇతర ఆర్థిక అంశాల విషయంలో ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం, కోతల విషయంలో మాత్రం అత్యంత వేగంగా వ్యవహరించడం విచారకరమని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆర్థిక హక్కులను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే ముందు ఉద్యోగ సంఘాలతో చర్చించి, పూర్తి వివరాలను వెల్లడించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సమగ్ర వివరణ ఇవ్వాలని, ఉద్యోగుల వేతనాల నుండి విధించిన కోతలను పునఃసమీక్షించాలని, పూర్తిస్థాయి మార్గదర్శకాలు పారదర్శక సమాచారాన్ని విడుదల చేయాలన్ని డిమాండ్ చెసారు. జీతం నుండే ప్రీమియం వసూలు చెసి విధానం మానుకోవాలని శంకర్ గౌడ్ సూచించారు. గతములో ప్రభుత్వ పునశ్చరణ ద్వారా చికిత్స తరవాత 50 నుండి 80 శాతం దాక ఎలాంటి ప్రీమియం లెకుండే డబ్బు చెలిస్నెవారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ ద్వారా ఉపాధ్యాయులూ బీమా చేయించుకున్నారు. టీచర్స్ పర్మిషన్ తీసుకొని హెల్త్ కార్డులు ఇవాలని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల బదిలీల జాతర

**మల్దకల్, మే31 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు బదిలీలు అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీలకు చేపట్టారు. ఐదు సంవత్సరాలు దాటిన వారిని బదిలీలకు అవకాశం కల్పించగా ఈనెల 31 తేదీలోగా పూర్తిస్థాయిలో బదిలీలను పూర్తిచేయనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మండల ప్రజాపరిషత్ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ పెద్ద నరసన్న ధరూర్,సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ రెడ్డి గద్వాల, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి ఉండవెల్లి, టైపిస్టు రహిమాన్ వడ్డేపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈవోలు హరిక దేవరకద్ర, కిషోర్ కొల్లాపూర్,మేఘన చిన్నంబావి మండలానికి బదిలీలయ్యారు. సంధ్యారాణి ఇటిక్యాల నుండిపాల్వాయికి వస్తున్నారు. జమీల నాగర్ కర్నూల్ నుండి అమరవాయికి బదిలీపై వస్తున్నారు. జోహాన్న మద్దెలబండ నుండి మల్లెందొడ్డికి, సుజాత మల్లెందొడ్డి నుండి ఎల్కూరుకు బదిలీపై వస్తున్నారు.

## అగ్నివీరులకు ఘన సన్మానం



**మక్తల్, మే31(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకం ద్వారా అగ్నివీర్‌లో భారత సాయుధదళం ఆర్మీకి బిజ్వార్‌కు చెందిన ముగ్గురు యువకులు చీర్ల కళ్యాణ్, గుడిసె కమలాకర్, పోర్ల గణేష్ ఎంపిక అయ్యారు. వీరిని బిజ్వార్ సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, వార్డు సభ్యులు చెన్నా రెడ్డి, యన్. రాఘవేందర్, సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా గ్రామ పంచాయితీ దగ్గర శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్న చంద్రప్ప, పోర్ల నర్సిములు, యన్. తిరుపతి, రాజా గౌడ్, పి.నర్సప్ప, జి.రఘు, యల్. రాజు, జె. భీమేష్, అనిల్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువతకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలి



**మక్తల్, మే31 (జనంసాక్షి):** కల్లుగీత కార్మికులైన గౌడ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక, గౌడ కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేసే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్న సందర్భంగా గౌడ కులానికి చెందిన వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.18 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ గౌడ కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా కల్లుగీత కార్మిక లైసెన్స్ లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గౌడ బిడ్డ పుట్టుకతోనే వృత్తితో అనుబంధం కలిగి ఉంటాడని తెలిపారు. తాటి, ఈత చెట్లు ఎక్కే వారికే కాకుండా గౌడ కుల ధ్రువీకరణ పత్రం కలిగిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఇవ్వాలని కోరారు. లైసెన్స్ లేని 50 సంవత్సరాలు దాటిన గౌడలకు ప్రత్యేకంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్నో సంవత్సరాలుగా గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో గౌడ సామూహిక భవనాలు, గౌడ విద్యార్థుల కోసం వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గౌడ సమాజ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, గౌడ హక్కులను గౌరవాన్ని కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు నారాయణ గౌడ్, వెంకప్ప గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన ఏఐ డిజిటల్ సదస్సు..



**నర్సాపూర్, మే31 (జనంసాక్షి):** నర్సాపూర్ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో జేఎన్టీయూ సహకారంతో ఒక్కరోజు నిర్వహించిన అవగాహన సదస్సును ఆదివారం విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ప్రిన్సిపాల్ సంజయ్ దుబే హెచ్ వోడి దశరథ రామయ్య హాజరై కృత్రిమ మెదస్సు డిజిటల్ లెర్నింగ్ భవిష్యత్తు లో కీలకమని తెలిపారు. విద్యార్థులకు ఏఐ డిజిటల్ లెర్నింగ్ సర్టిఫికెట్లను అందజేశారు.

# దేశరక్షణకు గాధిర్యాల్ యువతసిద్ధం..

**- అగ్నిపథ్‌లో ముగ్గురు యువకుల ఎంపికతో.. గ్రామంలో హర్షాతిరేకం..**





**మహమ్మదాబాద్, మే31 (జనంసాక్షి):** మండలంలోని గాధిర్యాల్ గ్రామ యువత దేశ సేవలో తమసత్తా చాటుతోంది.భారత దేశసరిహద్దుల్లో దేశ ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా,పెట్టే భారత సైన్యంలో చేరేందుకు గ్రామానికి చెందిన,ముగ్గురు యువకులు ఎంపిక కావడం గ్రామానికే గర్వకారణంగా మారింది.ఇండియన్ ఆర్మీ అగ్నిపథ్ పథకంలో(అకింపేట వర్ధన్,కొత్తపల్లి చందు,చౌదరి పవన్ కుమార్)ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరి శాయి. రైతు కుటుంబాల నుంచి వచ్చిన ఈయువకులు చిన్ననాటి నుంచే దేశభక్తిని హృదయంలో నింపుకుని క్రమశిక్షణతో ముందుకు సాగారు.ప్రతిరోజూ ఉదయం పరుగు, కఠినమైన శారీరక వ్యాయా మాలు, పట్టుదలతో చేసిన సాధన ఫలితంగా ఇండియన్ ఆర్మీలో చోటు సంపాదించారు. గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచిన వీరి విజయాన్నిచూసి.తల్లిదండ్రులు ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. అగ్నిపథ్‌లో ఎంపికైన ముగ్గురు యువకులను గ్రామస్తులు ఘనంగా అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో సేవ చేయడం మా జీవిత లక్ష్యం.దేశంకోసం పనిచేసే అవకాశం రావడం గర్వంగా ఉంది. కఠిన శిక్షణకు సిద్ధంగా ఉన్నాం" అని యువకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ...గాధిర్యాల్ గ్రామ యువత దేశ సేవలో ముందంజలో నిలవడం అభినందనీయమన్నారు. గ్రామం నుంచి మరింత మంది యువకులు సైన్యంలో చేరి దేశానికి సేవచేయాలని ఆకాంక్షించారు. యువత పట్టుదలతో కృషిచేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని ఈ ముగ్గురు నిరూపించారని పేర్కొన్నారు. ముగ్గురు యువకుల ఎంపికతో గాధిర్యాల్ గ్రామంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

## రాష్ట్ర సదస్సుకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు



**చేర్యాల, మే31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమ కారులు ఆదివారం హైదరాబాద్ లోని బషీర్బాగ్ ప్రెస్క్లబ్‌లో టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహిం చిన ఉద్యమకారుల సదస్సుకు చేర్యాల మండలం నుంచి వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఒక్కడివల్ల రాలేదని ఎంతోమంది కవులు కళాకారులు, ఉద్యమకారులు విద్యార్థులు, సకల జనులు ఏకమై పోరాడితే ఎంతోమంది బలిదానం చేస్తేనే వచ్చిందని గుర్తు చేశారు. కొద్దిరోజుల్లోనే ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య గౌడ్, అందే అశోక్, అంబటి నరసయ్య, ఉపేందర్ రావు, ఇన్నారెడ్డి, దూలం అంజయ్య, వైకుంఠం, ప్రసాద్, వెంకయ్య, సంతోష్, దామోదర్, మమత పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**- మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్**



**ఉర్కొండ, మే 31 (జనంసాక్షి);** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంచుతాయని ఉరుకొండ పేట మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్ తెలియజేశారు. మండలంలోని ఉరుకొండ పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా ఎం కేజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉరుకొండ పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంకేజీ యువసేన ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ పదివేల రూపాయలు, రెండవ బహుమతి కొండా గిరి ఐదువేల రూపాయలతో పాటు గెలు పొందిన జట్లకు షీల్డ్ లను బహుకరిస్తున్నట్లు ఆర్గనైజర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్రికెట్ ఆర్గనైజర్లు ఎండీ అక్బర్, మోటాపురం ఆంజనేయులు, కప్పేరా చందు, తాళ్ల శివ గౌడ్ ఎం కేజీ యువసేన సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

**- ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి**

**- రూ.10 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభం**



**చేర్యాల, మే31 (జనంసాక్షి):** సిసి రోడ్ల నిర్మాణం తో గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. ఆదివారం ఆకునూరు గ్రామంలోని 1,2 వార్డు పరిధిలోని బేడ బుడగ జంగాల కాలనీలో రూ. 5 లక్షలు, మాసి రెడ్డిపల్లి 9వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో సబ్ ప్లాన్ నిధుల నుండి నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కేటాయించి గ్రామాలు సస్యశ్యామలం కావడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నారు. గ్రామస్తులు సహకారంతో ప్రతి కాలనీలో సిసి రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి కరీం, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, ఎండి.హైమాద్, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, సుంచు హేమ, గణపురం బాలనరసమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా ఆదిశిలవాసుడు కళ్యాణం




**మల్దకల్, 31 (జనంసాక్షి) :** జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారము శ్రీనివాసుడు కళ్యాణోత్సవం కనుల పండుగగా ఘనంగా జరిగింది.దేవాలయం వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లదరావు,ఆలయఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మండ పంలోని కళ్యాణం జరిపించారు. బెంగళూరు వాస్తవులు ప్రకాష్ బాబు దంపతులు,మల్దకల్ వాస్తవులు బూడిద హనుమక్క హనుమంతు దంప తులు, ఉత్తనూర్ గ్రామ వాస్తవులు సమరసింహారెడ్డి దంపతులు,కళ్యాణం జరిపించారు.వేద మంత్రాలతో ఆలయ అర్చకులు రమేష్‌చారి, మధు సూదనాచారి, రవిచారి స్వామివారి కళ్యాణం జరిపించారు.అనంతరం ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు కళ్యాణం జరిపించిన దంపతులకు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోచంద్రశేఖర రావు, వీరా రెడ్డి, పద్మారెడ్డి బాబురావు, పూజారులు అర్చకులు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వీరన్నపేట క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- డ్రైవర్ మృతి క్లీనర్‌కు తీవ్రగాయాలు**



**చేర్యాల, మే31, (జనంసాక్షి):** ఆదివారం తెల్లవారుజామున సిద్ది పేట - జనగామ జాతీయ రహదారి -365/B చేర్యాల మండ లం వీరన్నపేట స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జనగామ నుంచి చేర్యాల లోడుతో వస్తున్న లారీ వీరన్నపేట స్టేజి వద్ద ఉన్న కల్వర్టును ఢీకొని కింద పడటంతో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో స్థానికులు చూసి వెంటనే లారీ క్లీనర్‌ను ప్రాణాలతో బయటికి తీశారు. డ్రైవర్ మాత్రం క్యాబిన్లో ఇరుక్కుపోయి మృతి చెందారు. విషయం తెలు సుకున్న స్థానిక చేర్యాల పోలీసులు, 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్‌లో నుంచి డ్రైవర్‌ను క్రేన్ సహాయంతో బయటకు తీసి చేర్యాల ఆసుపత్రికి తరలించారు.

## బిజెపికి వేణుమాధవ్ రాజీనామా...



**సంగారెడ్డి టౌన్, మే31 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నెమలి కొండ వేణుమాధవ్ రాజీనామా సమర్పించారు. ఈ సంద ర్భంగా వేణుమాధవ్ బిజెపి రాజీనామా చేసినట్లు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన పది సంవత్సరాలు గా భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ముషీరాబాద్, కామారెడ్డి నియోజకవర్గాల ఇన్చార్జిగా, బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గా నెమలికొండ వేణుమాధవ్ పార్టీకి సేవలు అందించారు. త్వరలోనే తన రాజ కీయ భవిష్యత్తు కార్యక్రమాలను వెల్లడిస్తానని వేణుమాధవ్ ఈ సందర్భంగా తెలిపారు. గడిచిన పది సంవత్సరాల బిజెపి సమయంలో తనకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, రామచంద్రరావు, పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావులకు నెమలికొండ వేణుమాధవ్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎస్ఎస్, హిందు వాహిని నేపథ్యం కలి గిన నెమలికొండ వేణుమాధవ్ బిజెపికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది.

# గ్రామైక్య సంఘ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్, మే31 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని 22 వ వార్డ్ రామ్ నగర్ లో గ్రామైక్య మహిళా సంఘ సభ్యులకు నిర్మలా జగ్గారెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. రామ్‌నగర్, రామ్ మందిర్‌లోని ఆమె స్వగృహంలో, స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ ఆదివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉందని, ఏ ప్రభుత్వ కార్యక్రమం మొదలుపెట్టినా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని, గత ప్రభుత్వం లో పంపిణీ చేసిన చీరలను పొలాల వద్ద బెదురు కోసం వాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్,



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి, వార్డు పెద్దలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్డు పనులకు శ్రీకారం



**కేటీదొడ్డి, మే31 (జనంసాక్షి):**గ్రామీణ ప్రాంతాల రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం కేటిదొడ్డి మండలం నుండి గట్టు మండలానికి వెళ్లే మట్టి రోడ్డు పునరుద్ధరణ మరియు నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ... కేటిదొడ్డి, గట్టు మండలాల మధ్య ప్రయాణించే ప్రజలకు, ముఖ్యంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి ఈ రోడ్డు ఎంతో కీలకమైనదని తెలిపారు. గత కొంతకాలంగా ఈ మార్గంలో ప్రయాణం అత్యంత ఇబ్బందికరంగా మారిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయించి, నేడు పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

రైతాంగానికి, ప్రయాణికులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాబోయే రోజుల్లో రవాణా సౌకర్యం మరింత మెరుగుపడేలా ఈ రోడ్డు పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, యుద్ధప్రాతిపదికన త్వరగా పూర్తి చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు సీనియర్ నాయకులు యుగంధర్ గౌడ,బి కొండయ్య, డి వీరేష్ వార్డ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**నారాయణపేట, మే31 (జనంసాక్షి):** ప్రతి నెల చివరి ఆదివారం భారత ప్రజలకు టెలికాస్ట్ ద్వారా తన మనసులోని మాటను తెలుపుతూ దేశం లోని, ప్రపంచంలోని సమకా లంలో జరుగుతున్న అన్ని సమస్యలను తట్టి లేపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆది వారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారా యణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శ్రద్ధగా వీక్షించారు. ఈకార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందునామాజీ ,కౌన్సిలర్ ప్రభాకర్,కే. శ్రీనివాస్,ఉమాకాంత్,తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

# బైక్‌ను ఢీకొన్న లారీ

**- తండ్రి మృతి కుమారుడికి తీవ్ర గాయాలు**

**- కొడుకు కళ్ళ ఎదుటే తండ్రి మృతి**



**నిజాంపేట్, మే 31 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ గ్రామానికి చెందిన బోయి దుర్గయ్య కుమారుడు దుర్గేష్ తన బైక్ పై కొచ్చేరు మైసమ్మ ఆలయం బందువుల ఫంక్షన్ కోసం బయలుదేరగా కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో లారీ డ్రైవర్ లారీని అతి వేగంగా నడుపుతూ బైక్ కు బలంగా ఢీకొట్టడంతో బోయి దుర్గయ్య(60) సంఘటన స్థలంలోని మృతి చెందాడు. దుర్గేష్ కాలుకు బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో కల్మషం లేకుండా ఉండే దుర్గయ్య మరణ వార్త వినగానే గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. పెద్దకుమారుడు అంజయ్య పిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నీటి సమస్యను తీర్చిన కౌన్సిలర్



**చేర్యాల, మే31 (జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని 8వ వార్డు శ్రీరామ నగర్ కాలనీలో కాలనీవాసులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కౌన్సిలర్ బుదారి సురేష్ బోర్ వేయించి ఆది వారం రోజు మోటార్ బిగించి నీటిని కలనివాసులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బీరెడ్డి ఇన్నా రెడ్డి, పాము శ్రీనివాస్, పింజరి చందర్, మధు, భాస్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## అందుబాటులో సబ్సిడీపై జనుము విత్తనాలు



**నర్సాపూర్, మే31 (జనంసాక్షి):** నర్సాపూర్ మండల వ్యవసాయ కార్యాలయంలో జనము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆదివారం మండల వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. 40 కిలోల బస్తా ధర రూ, 3,110 గా నిర్ణయించగా ఒక బస్తా 2.5 ఎకరాలకు సరిపోతుందని పేర్కొన్నారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ తో వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. పచ్చి రొట్టె పంటల వినియోగంతో భూసారం పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.

## అచ్చంపేట పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం

**- అధ్యక్షుడుగా బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా మనోహర్ పటేల్ ఎన్నిక**



**అచ్చంపేట, మే30 (జనంసాక్షి):** పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఎన్నికలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో అధ్యక్షుడిగా అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా కన్నోజ్ మనోహర్ ప్రసాద్ (మన్ను పటేల్), కోశాధికారిగా పోకల ప్రవీణ్ విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కందికొండ శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా ఎండి ఫహీం ఎన్నికయ్యారు. మొత్తం 236 మంది సభ్యులకు గాను 217 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. సభ్యుల మద్దతుతో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులకు క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని, సభ్యులందరినీ కలుపుకొని పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు ఎన్నికల నిర్వాహకులు వెల్లడించారు.

## తీగలకుంటపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు



కోహెడ, మే31 (జనంసాక్షి): మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో ఆదివారం మత్తడి పోచమ్మ తల్లికి రెడ్డి సంఘము, ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోనాలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని, అలాగే పాడి పంటలు బాగా పండాలని, తమ పిల్లా పాపలను చల్లంగా చూడాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మ్యాకల స్వర్ణ లత - సురేందర్ రెడ్డి, రెడ్డి సంఘము నాయకులు, ముదిరాజ్ సంఘము అధ్యక్షులు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీపనగండ్ల కుమ్మరి సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక




**వీపనగండ్ల, మే31 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కుమ్మరి సంఘం నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికూడ జయంతిరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గోవర్ధనగిరికి చెందిన కుమ్మరి వెంకటస్వామి ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షునిగా వీపనగండ్లకు చెందిన బి. వెంకటస్వామి నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షుడు బి.వెంకటస్వామి వీపనగండ్ల అధ్యక్షుడు కుమ్మరి వెంకటస్వామి గోవర్ధనగిరి,ప్రధాన కార్యదర్శి బి.యుగంధర్ కల్వరాల కోశాధికారి బి.నాగరాజు గోపాల్ దీన్నే, ఉపాధ్యక్షులు బి.మన్యం పుల్గర్ చర్ల,బి.రవి తుంకుంట,పి. వెంకటస్వామి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సంఘ నాయకులు అభినందిస్తూ, కుమ్మరి వృత్తి అభివృద్ధి, సంక్షేమం మరియు హక్కుల సాధన కోసం ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కుమ్మరి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శికి ఆల్ దబెస్ట్..



**- మహమ్మదాబాద్, మే31 (జనంసాక్షి):** ఇటీవలే బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శుకి 7వ,వార్డ్ మెంబర్ తలారి భాగ్యలక్ష్మి,ఆల్ దబెస్ట్ తెలిపారు. మహమ్మదాబాద్ మండలంలోని, గాధిర్యాల్ గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా,విధులు నిర్వహించిన, గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ బదిలీ అయ్యారు. గ్రామ అభివృద్ధి. దిశగా ముందుకు సాగించి. గ్రామంలో మరెన్నో అభివృద్ధి పనులుచేశారు. కోయిలకొండ మండలం. లింగంపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహించబోతున్న. పంచాయతీ కార్యదర్శి హాజీకి వార్డు మెంబర్ భాగ్యలక్ష్మి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గ్రామానికి తమ కుటుంబానికి చేసిన సేవలు గుర్తించుకొని,ఆల్ దబెస్ట్ చెప్పారు.



# మెరిసిన విద్యార్థుల ప్రతిభ..!

- కష్టపడ్డారు.. స్థానం పొందారు
- బాసర ట్రిపుల్ ఐటీ కి ఏడు మంది విద్యార్థులు
- మల్కాపూర్ పాఠశాల నుంచి ఏడు మంది ఎంపిక
- విద్యార్థులను అభినందించిన హెచ్ఎం యాదగిరి

**సంగారెడ్డి ప్రతినిధి, మే31 (జనంసాక్షి):** వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు. ప్రైవేటు విద్యా సంస్థల్లో వేలకువేలు రుసుములు చెల్లించి చదివించే స్థోమత తల్లిదండ్రులకులేదు. దీంతో అందుబాటులోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని కళ్లారా చూశారు. ఆ ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో రేయింబవళు కసితో చదివారు. ఆపై సత్తా చూపి రాణించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఇటీవల ట్రిపుల్ ఐటీ ఎంపికై శభాష్ అని పించుకున్నారు. పాఠశాల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యా ర్థులను మండల విద్యాధికారి దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి అభినందించారు.

మల్కాపూర్ పాఠశాలలో ఇటీవల జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో 19 మంది విద్యార్థులు 550 పైన మార్కులు సాధించి మెప్పు పొందారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సహకారంతో విద్యార్థులు అనుకున్నది సాధిస్తున్నారు. ఒకవైపు ఇంట్లో కుటుంబ సభ్యులకు సహాయపడుతూ మరో వైపు చదువుతూనే ట్రిపుల్ ఐటిలో స్థానం దక్కించుకున్నారు. త్రిపుల్ ఐటి లొ సీటు సాధించిన ఏడు మంది విద్యార్థులు ఏ , వర్షిత , ఎన్ . ధనలక్ష్మి , ఎం. మనీష్, ఈ .సాయి భాను, కే. అరవింద్, ఏ. వైష్ణవి, ఎన్. అమూల్య మనోభావాలు వారి మాటల్లోనే...

**సర్కారు కొలువుపై గురి ....విద్యార్థిని, వర్షిత .............**

**సర్కారు కొలువు సాధించడమే లక్ష్యంగా చదువుతుసంతోషంగా ఉంది ............**

**విద్యార్థిని, వైష్ణవి ....**



బాసర ట్రిపుల్ ఐటీలో స్థానం రావడం చాలా సంతోషంగా ఉంది. కష్టపడి చదివినందుకు ఫలితం దక్కింది. మల్కాపూర్ పాఠశాలలో పదోతరగతి చదివాను. 10కి10 జీపీఏ సాధించా. పాఠశాలలో ఉపాధ్యా యులు పాఠాలు అర్థవంతంగా బోధించడం వల్లే సాధ్య మైంది. ఐఏఎస్ కావాలన్నదే నా కల. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహ కారం వల్లే ట్రిపుల్ ఐటి లో స్థానం దక్కించుకున్నా. ఇంకా బాగా చదివి అనుకున్నది సాధిస్తా.

**ఇంజినీర్ అవుతా ....... విద్యార్థి మనీష్ .........**



ఇంజినీర్ గా ప్రత్యేక గుర్తింపు పొందాలన్న లక్ష్యం ఉంది. దీని కోసం ఇప్పటి నుంచే నా వంతు కృషి చేస్తున్నాను. ఉపాధ్యా యుల సూచనలతో లక్ష్యాన్ని సాధిస్తాను.

**కష్టం వృథా కాలేదు ........ విద్యార్థి, సాయి బను .......**



మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోత రగతి పూర్తి చేశా. కష్టపడి చదివి 10కి10 జీపీఏ సాధించా. నేను పడిన కష్టం వృథా కాలేదు. బాసర ట్రిపుల్ ఐటీలో స్థానం దక్కించుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదివించారు. పాఠశాల సమయం అయిపోయిన తరువాత కూడా సాధన చేయించారు. ఈ కారణంగా నేను పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాను.

**ఉపాధ్యాయుల కృషితోనే ట్రిపుల్ ఐటీలో సీటు..... విద్యార్థి, అరవింద్........**

పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల కృషితోనే 576 మార్కులు సాధించా.. ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. చదువులో రాణించి పాఠ శాలకు మంచి పేరు తీసుకొస్తాను. ఉన్న తంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుంటాను.

**మంచి ఉద్యోగం సాధించాలని ఉంది ..... విద్యార్థిని, అమూల్య .........**

ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదలతో పది వార్షిక పరీక్షల్లో 570 మార్కులు సాధించా. ట్రిపుల్ ఐటీలో సీటు రావడం సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో పై చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తానని నమ్మకం ఉంది . ఉత్తమ బోధన అందించిన ఉపాధ్యాయులకు రుణపడి ఉంటా.











## మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు

**- కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్**



**కొల్చారం, మే31 (జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడిపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహీనుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జరిమానా తో పాటు శిక్ష కూడా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ తో పాటు అవసరమైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందన్నారు. మద్యం ప్రభావంలో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత కోసం పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

## హెల్త్ కార్డులపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**- తపస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్**



**సంగారెడ్డి, మే31 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల అభిప్రాయాలకు పరిగణలోకి తీసుకోకుండా మే నెల జీవితంలో 1.5 శాతం కోత విధించడం అన్యాయమైన చర్య అని స్పష్టమైన విధానాలు ప్రకటించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా ఖండిస్తుందనీ తపస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డు విషయంలో ప్రభుత్వం విధి విధానాలు ప్రకటించకుండానే వేతనాల నుండి 1.5 శాతం వసూలు చేయడం అన్యాయమన్నారు. ఏ ఆసుపత్రులు ఈ పథకానికి ఒప్పుకున్నాయో జాబితా విడుదల చేయలేదనీ భార్యాభర్తల ఇద్దరి నుండి 1.5 శాతం వసూలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు.ఈ పథకంలో అందర్నీ నిర్బంధంగా చేర్చడం సరి అయినది కాదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే మే నెల వేతనం నుండి కోత విధించిన 1.5 శాతం వేతనాన్ని ఉద్యోగుల అకౌంట్ కు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయమై పునసమీక్షించి చర్యలు చేపట్టాలని, ఈ పథకం అవసరం లేని వాళ్లకు మినహాయింపు నివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బీడీ టేకేదార్ తలకొక్కుల యాదయ్య



**చేర్యాల, మే31 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని ఆకు నూరు గ్రామానికి చెందిన బీడీ టేకేదార్ తలకొక్కుల యాదయ్య (68) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య సంఘం సభ్యులతో కలిసి ఆదివారం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మృతి బీడీ రంగానికి, పద్మశాలి సమాజానికి తీరనిలోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్య క్రమంలో పద్మశాలి సంఘం మండల నాయకులు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, తలకొక్కుల వెంకన్న, సంఘం సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.